# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం I 17 I ఆగస్టు I 2023 I పేజీలు : 9






# ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

**–పాల్వంచ ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**– అపరిశుభ్ర పరిస్థితులపై సిబ్బందిపై ఆగ్రహం**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 16 (మనం ప్రతినిధి) :** మీ పిల్లలను , మీ ఇంటిని ఇలాగే అపరిశుభ్రంగా ఉంచుతారా ? పిల్లలకు ట్రంక్ పెట్టెలు ఇవ్వలేదు, బెడ్స్ ఇవ్వలేదు , హాస్టల్ అపరిశుభ్రంగా ఉంది, ఇలా ఉంటే పిల్లలు ఏ విధంగా చదువుకుంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఎస్సి అభివృద్ధి శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు . బుధవారం పాల్వంచ మండలం , అంబేద్కర్ సెంటర్లోని షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు . వంటగదిని , విద్యార్థుల రూములను పరిశీలించారు . విద్యార్థులతో ఎలాంటి ఆహారం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు . ఈ రోజు మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా? అని వంటగదిని పరిశీలించారు . రూములకు వైట్వాష్ లేదు , ఎక్కడి బూజులు అక్కడే ఉన్నాయి , వంటగదిలో అపరిశుభ్రత ఉంది , అక్కడే వంట సామాగ్రి ప్రక్కనే చెత్త ఉంది . ఏం చేస్తున్నారని ప్రశ్నించారు . పాచ్ వర్కులున్నాయి ఏంటి ఈ దుస్థితి అని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి తక్షణమే ఫోన్ చేసి విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారు తనకు నివేదిక అందచేయాలని ఆదేశించారు . రిజిష్టర్లో



నమోదులు ప్రకారం విద్యార్థులు ఇక్కడ లేరని , ఎందుకు వ్యత్యాసం వస్తున్నదని వార్డ్పై ఆగ్రహం వ్యక్తం చేశారు . కిషోర్ అనే 8 వ తరగతి విద్యార్థిని ఎందుకు బడికి వెళ్లలేదని అడిగి తెలుసుకున్నారు . జ్వరం వస్తున్న కారణంగా వెళ్లలేకపోయానని విద్యార్థి తెలుపగా ఎన్ని రోజుల నుండి జ్వరం వస్తున్నదని , ఆసుపత్రిలో చూపించారా లేదా మందులు వేసుకున్నావా లేదా అని అడిగి తెలుసుకున్నారు . ఇవ్వకపోతే తనకు చెప్పాలని , పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటానని విద్యార్థికి సూచించారు . వ్యాధులు ప్రబలే కాలమని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని , 5లో..

# ఓటు ప్రాముఖ్యతపై ప్రణాళికాబద్ధంగా ప్రచారం

**జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్**



**ఖమ్మం, ఆగస్టు 16(మనం న్యూస్):** ఓటు ప్రాముఖ్యత పై ప్రణాళికాబద్ధంగా ప్రచారం చేయాలని జాయింట్ ఎన్నికల ప్రధాన అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ సమీపిస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్అవుట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్ళే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు టర్న్అవుట్ పెంచేందుకు అనుసరించే వ్యూహం, చేపట్టే కార్యక్రమాల పై నివేదిక సమర్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల కనుగుణంగా ప్రచారం చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత పై విస్తృత ప్రచారం కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి 790 మాత్రమే ఉందని, దీని పై ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన మహిళా ఓటర్లునమోదు విస్తృతంగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ వారిగా ఓటరు జాబితాలో లింగ నిష్పత్తి గమనించి తక్కువ 5లో..

# తెల్లం వెంకట్రావు పార్టీ మార్పు పై పొంగులేటి వ్యూహమేంటో.....?

**సీటు దక్కదని తెలిసినా**
**కాంగ్రెస్ లో చేరిన వైనం**
**బిఆర్ఎస్ కి చెక్ పెట్టేందుకే పార్టీ మార్పా..?**

**భద్రాచలం ,ఆగస్టు 16( మనం న్యూస్):** భద్రాచలం రాజకీయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మొదటి నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా పేరుపొందిన తెల్లం వెంకట్రావు తిరిగి బిఆర్ఎస్ గూటికి చేరాలని నిర్ణయించుకున్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం తీసుకున్న వెంకట్రావు రెండు నెలలు కాక ముందే యూటర్న్ తీసుకోవడం వెనుక ఏ వ్యూహముందనేది రాజకీయ విశ్లేషకులంటున్నారు.

వెంకట్రావు కి భద్రాచలం అసెంబ్లీ స్థానానికి పోటీ చేయాలని కోరిక ఉన్నప్పటికీ పొంగులేటి సూచనలతో కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే పొదేం వీరయ్య ఉండటం మళ్లీ అతనికి టిక్కెట్ వచ్చే అవకాశం నిండుగా ఉన్నాయి. డిసిసి అధ్యక్షులు ఎఐసిసి ఉపాధ్యక్షులుగా వీరయ్య కొనసాగుతున్నారు. భద్రాచలం కాంగ్రెస్ సీటు వీరయ్య కే వస్తుందని చిన్న పిల్లవాడిని అడిగినా తెలుస్తుంది. అంతా తెలిసి తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు భద్రాచలం అసెంబ్లీ సీటు తనకే కేటాయించాలని, లేనియెడల పార్టీ మారటం ఖాయమని గత రెండు రోజులుగా అధిష్టానికి సంకేతాలు ఇచ్చారు. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సీటు రాదని



తెలిసి కూడా పార్టీలో చేరారు. మరి ఇప్పుడు ఎందుకు మరల పార్టీ మారు తున్నారు. అనేదే ప్రజలకు అర్థం కాని ప్రశ్న. కాంగ్రెస్ పార్టీలోకి చేరకముందు టిఆర్ఎస్ పార్టీలోని కొనసాగితే, అసెంబ్లీ సీటు తో పాటు అధిష్టానం కేసీఆర్ ఆశీస్సులు కూడా పుష్కలంగా ఉండేవి. ఇప్పుడు మరలా టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. బిఆర్ఎస్ సీటు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గెలుపు, ఓటమి ప్రజల చేతుల్లోనే ఉంది. భద్రాచలం అసెంబ్లీ సీటు పై ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానానికి ఒక సమాచారం అందినట్లు తెలుస్తుంది. భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి ప్రభావం ఉమ్మడి ఖమ్మం జిల్లా పై పడుతుందని ,2024 ఎన్నికల్లో ఈసారి రాజకీయ అనుభవం, ఆర్థిక బలమైన నాయకుడిని భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీలో నిలబెట్టాలని ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహం రచించినట్లు రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 స్థానాలలో బిఆర్ఎస్ కి పార్టీ ఒక్క అభ్యర్థిని కూడా అసెంబ్లీ గేటు దాటనివ్వను అని శపథం చేశారు . కెసిఆర్ మనసులో ఉన్న వ్యూహం ప్రకారం సమర్థుడైన నాయకుడిని భద్రాచలం అసెంబ్లీ నుంచి పోటీ చేసి గెలిస్తే, పొంగులేటి శపథం నెరవేరకపోగా పొంగిలేటి చరిష్మా అధిష్టానం వద్ద తగ్గే అవకాశం ఉంది. అందుకనే తెల్లం వెంకట్రావు ను మళ్లీ బిఆర్ఎస్ పార్టీలో చేరే విధంగా పొంగులేటి వ్యూహం రచించినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన తర్వాత మానే రామకృష్ణ, బుచ్చయ్య బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు తమకున్న రాజకీయ పెద్దల ద్వారా తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. భద్రాచలం టిఆర్ఎస్ అసెంబ్లీ సీటు తమకే వస్తుందని ఈ ఇద్దరు నేతలు ఆశాభావంతో ఉన్నారు . ఇప్పుడు తెల్లం వెంకట్రావు మరలా టిఆర్ఎస్ పార్టీలోకి జాయిన్ అయ్యి ఎమ్మెల్యే టికెట్ వచ్చినట్లయితే మిగతా 5లో..

# ఉత్తమ సేవలు అందించినప్పుడే ఉద్యోగికి ప్రజల మన్ననలు : ఎంఎల్ఏ కందాళ

**తిరుమలాయపాలెం, ఆగస్టు 16 (మనం న్యూస్) :** ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగి ప్రజల మన్ననలు పొందుతాడని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం ఎంపీడీవో గా సుమారు నాలుగున్నర సంవత్సరాలు విధులు నిర్వహించి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఎంపీడీవో బానోత్ జయరాం నాయక్ బదిలీపై సత్తుపల్లి ఎంపీడీవో గా వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ప్రస్తుత ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో ఎంపీడీవో జయరాం ఎంత కృషి చేశారని ఆయన అన్నారు. ఆయన ఎక్కడ పని చేసినా ప్రజలకు మంచి చేస్తారని అలాంటి ప్రభుత్వ ఉద్యోగులు పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో పనిచేయటం ఎంతో అదృష్టమని అన్నారు. అనంతరం ఎంపీడీవో జయరాం నాయక్ కు వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్లు తదితరులు ఘనంగా ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్



సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆలస్యం నాగేశ్వరావు, దేవరం దేవేందర్ రెడ్డి, రామసహాయం హరిత రెడ్డి, కొండబాల వెంకటేశ్వర్లు, బండ్ల విజయ సురేష్ గడ్డి కొప్పుల రాజు, హలవత్ జ్యోతి శ్రీనివాస్ మట్ట కృష్ణారావు, మాజీ రైతుబంధు కన్వీనర్ చావా శివరామకృష్ణ, నామ ప్రసాద్ వీరబోయిన మౌనిక శ్రీనివాస్ తాసిల్దార్ పిల్లి రాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్, ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్, పులుగుజ్జు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు ఏపీవో నరసింహారావు, ఏపిఎం అలివేలు మంగ, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, ఏనుగుల మాలతి శ్రీధర్ కార్యదర్శులు బాలాజీ, వినోద్, యాకయ్య, సాలే ఉపేందర్, రామ్ లాల్, యలమద్ది రమేష్, రమ్య, సోనాలి మాధవి అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం

## 500 పశువులకు గాలికుంటు టీకాలు

## నట్టల నివారణ మందులు పంపిణీ

**నేలకొండపల్లి , ఆగష్టు 16(మనం న్యూస్):** మండలంలోని కోనాయి గూడెం గ్రామ పంచాయతీలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ సంజయ్ రెడ్డి 500 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసి, నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు. తద్వారా పశువులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు పాల దిగుబడిని గణనీయంగా పెంచుకొని ఆర్థిక స్వావలంబన సాధించవచ్చన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు పశువులు ఈడ్చుకుపోవడం జరుగుతుందన్నారు. తెల్ల పశువులకు రైతులు తప్పనిసరిగా చర్మముద్ద వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ టీ మురళి, గోపాలమిత్రులు పాండు, నరేష్, రైతు సమన్వయ సమితి గ్రామ కన్వీనర్ మేకల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి వీరబాబు, రైతులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి

## – చదవడం, రాయడం తప్పనిసరిగా నేర్పించాలి : డీఈవో సోమశేఖర శర్మ

**ఏన్కూరు, ఆగస్టు 16(మనం న్యూస్):** విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.సోమశేఖర శర్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జన్నారం, నూకలంపాడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో సెల్ ఫోన్ వాడటం



నిషేధించడం జరిగిందని, అందుకు విరుద్ధంగా ఎవరన్నా పాఠశాల సమయంలో సెల్ ఫోన్ వాడినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, నోట్ బుక్స్ ను కరెక్షన్ చేయాలని, విద్యార్థులకు బోధించే ముందు ప్రతి సబ్జెక్టును ప్రిపేర్ అవ్వాలని, ప్రతి పాఠశాలలో చివరి పిరియడ్ ను డ్రిల్లింగ్ పీరియడ్ గా, ఎక్కాలు, శతక పద్యాలు, ఇంగ్లీష్ వరడ్స్ నేర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి, డి, జయరాజు, సీఎంవో రాజశేఖర్, ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోస్టల్ జీవిత బీమా కుటుంబానికి ధీమా

## బాధిత కుటుంబానికి రూ. 3,28,800 లు పంపిణీ

**నేలకొండపల్లి , ఆగష్టు 16(మనం న్యూస్):** నేలకొండపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో నేలకొండపల్లికి చెందిన జాల శివబాబు గ్రామీణ తపాలా కార్యాలయంలో జీవిత బీమా చేశారు. ఇటీవల ఆయన మరణించడంతో నామినీగా ఉన్న అతని మాతృమూర్తి జాల లింగమ్మకు గ్రామీణ తపాలా జీవిత బీమా నుండి మంజూరైన 3,28,800 రూపాయల నగదును బుధవారం నేలకొండపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ చామకూరి మల్లయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తపాలా జీవిత బీమాలో చేరి కుటుంబానికి భరోసాగా నిలవాలన్నారు. గ్రామీణ తపాలా కార్యాలయంలో ప్రతి ఒక్కరూ ఖాతాలు ప్రారంభించి అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ ను పొందే సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం బిపిఎం పి.వంశీ, కోరట్లగూడెం కే గోవిందరావు, బోదులబండ ఏబిపిఎం ప్రణయ్, రాజేశ్వరం ఏబిపిఎం బి రాకేష్, ఈడీ పేకర్ గడిపల్లి శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని గుడి వద్ద అన్నదానం

**మధిర,ఆగస్ట్16(మనం న్యూస్):** మధిర మెయిన్ రోడ్ లోని వినాయక గుడి వద్ద అన్నదాన దాతలు పచ్చిపులుసు ప్రమోద రామ్, జ్ఞాన సింధు వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక ఆలయ కమిటీ చైర్మన్ బాణాల శంకరాచారి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని అన్నదాతలను అభినందించారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా వినాయకుని గుడి వద్ద అన్నదాన కార్యక్రమంనకు ఆర్థిక సహకారం అందించవలసినది గా కోరారు. ఈకార్యక్రమంలో పూజారి రవి శాస్త్రి,వలిశెట్టి శ్రీనివాసరావు, బాలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# రిక్షా కార్మికులు కు దుప్పట్లు పంపిణీ

**కల్లూరు టౌన్ ఆగస్ట్ 16(మనం న్యూస్):** లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ , ఖమ్మం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్ చలువాది నగేష్ కుమార్, మమత ల పెళ్లి రోజు సందర్భంగా బుదవారం ఉదయం 11 గం'కు కల్లూరు సెంటర్లో 30 మంది రిక్ష కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దారా సురేష్, సెక్రటరీ లంక అప్పలనాయుడు, ట్రెజరర్ రాయల సత్యనారాయణ ఉపాధ్యక్షులు గంగుల నారాయణరావు, గులివిందుల పలనాయుడు, దోసపాటి భాస్కరరావు, చుండూరి శ్రీనివాసరావు, కొప్పరపు నరసింహారావు, ఇంతోజ్ రమేష్, మరియు ఆర్యవైశ్య పెద్దలు అంజయ్య , చారు గుండ్ల అచ్యుత , గుర్రం శ్రీనివాసరావు (వెంకటేశ్వరావు), దోసపాటి కృష్ణఅర్జునరావు మరియు కల్లూరు మండల రిక్షా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబానికి ఉప సర్పంచ్ ఆర్థిక సహాయం

## – క్వింటా సాంబమసూరి బియ్యం అందజేత

**ఏన్కూరు, ఆగస్టు 16(మనం న్యూస్):** మృతురాలి కుటుంబానికి ఆరికాయలపాడు గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయం చేశారు. మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన కోట వీరమ్మ గతవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు బాసటగా నిలిచారు. మృతురాలి కుటుంబానికి రూ.5 వేల విలువగల క్వింటా సాంబమసూరి బియ్యాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులు ఉప సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుగ్గిరాల ముత్తమ్మ, వార్డు సభ్యులు బట్టు హనుమంత్ రెడ్డి, పొరల్ల నాగేశ్వరరావు, గ్రామస్తులు సిలువేరు సుబ్బారావు, రామారావు, పుల్లూరు నాగేశ్వరరావు, రేళ్ల వెంకటేశ్వర్లు, మొగునూరి ఉపేందర్, నరసింహారావు, కోట మహేష్, కోట సతీష్, సురేష్, కోట గణేష్, నరేష్, మోదుగు వెంకన్న, కోట భద్రయ్య, వంకాయల చిన్న వెంకయ్య, వెంకటాచారి, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన



**మధిర, ఆగస్ట్16(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం విడుదల చేసిన 30 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మున్సిపాలిటీ నందు గల 4, 8 వ వార్డు లో గల పలు సిసి రోడ్ల నిర్మాణాలకు సుమారు 22 లక్షల విలువ చేసే పనులుకు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మధిర మున్సిపాలిటీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు ,వార్డు సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## గాయపడ్డ ఫోటో గ్రాఫర్ కు 8 వేల ఆర్థిక సాయం



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 16(మనం న్యూస్):** ఇటీవల కాలంలో హైదరాబాద్ ఈవెంట్ అనంతరం బయలు దేరిన పేద కుటుంబానికి చెందిన తెళ్ళురి రాంబాబు తిరుగు ప్రయాణంలో కార్ ప్రమాదానికి గురై ఇంట్లో ఉండటంతో పూట గడవటం కష్టతరం అయింది.దీనితో సాటి ఫోటోగ్రాఫర్ కు సహాయం చేయాలని సహృదయంతో కల్లూరు మండల ఫోటో గ్రాఫర్ ల సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి,కోశాదికార్ల ఆధ్వర్యంలో సంఘ సభ్యుల సహకారంతో బుధవారం 8 వేల రూపాయలు ను బాధిత ఫోటో గ్రాఫర్ కి అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు,కోశాధికారి మర్సకట్ల డేవిడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మ్రైల నాగేశ్వరరావు,గౌరవ సలహాదారులు బివి,ఉపాధ్యక్షులు రావూరి రవి,సహాయ కార్యదర్శి రామారావు,ప్రచార కార్యదర్శి వెంకట్,కుటుంబ భరోసా ఇంచార్జ్ సలీమ్,కార్యవర్గ సభ్యులు చల్లా నరసింహారావు, అశోక్ వేపూరి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్



**దమ్మపేట, ఆగష్టు 16(మనం న్యూస్):** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత పామాయిల్ పరిస్థితులపై కొద్దిసేపు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పిటిసిలు, దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, పామాయిల్ కర్మాగారం మేనేజర్లు బాలకృష్ణ, కల్యాణ్ ,బిఅర్ఎస్ నాయకులు కాసాని నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ల బదిలీలో ఎమ్మెల్యే రేగా హస్తం
### బిజెపి టౌన్ అధ్యక్షులు లింగంపల్లి రమేష్



**మణుగూరు, ఆగస్టు 16 (మనం న్యూస్)** :భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ కార్యాలయం నందు మణుగూరు ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం జరిపారు ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికారులను బదిలీ చేసే క్రమంలో మణుగూరుకు నూతనంగా వచ్చిన తహసిల్దార్ టి శ్రీనివాస్ రావు ను వేను వెంటనే బదిలీ చేయడంపై అధికార పార్టీ హస్తం ఉందని అధికార పార్టీకి లోబడి పని చేయనందుకే తహసిల్దార్ మార్పు జరిగిందని దీని వెనక స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు గారి పాత్ర ఉందని ఆరోపించారు. దళితుడనే సాకుతోనే తహశీల్దార్ మార్పు జరిగిందని మేం భావిస్తున్నామని తెలిపారు. ఈ బదిలీని భారతీయ జనతా పార్టీ, ఎమ్మార్పీఎస్ తరపున ఖండించారు. శ్రీనివాసరావు బదిలీని జిల్లా కలెక్టర్ పునర్ పరిశీలించి నీతి నిజాయితీకి మారుపేరైన శ్రీనివాస రావు ని వెంటనే మణుగూరుకు బదిలీ చేయాలని భారతీయ జనతా పార్టీ మరియు ఎంఆర్పీఎస్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ కొమ్ము హుస్సేన్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెక్క రమేష్ ,నియోజకవర్గ కో కన్వీనర్ ఇసుకల కొండయ్య నాయకులు పాల్గొన్నారు.

### భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై
# కలెక్టర్‌ని కలిసిన పొదెం వీరయ్య



**భద్రాచలం,ఆగస్టు 16( మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా ని ఎంఎల్ఏ పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా కలసి భద్రాచలం నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోదావరి నది వరదల వలన భద్రాచల ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంతర్గత రహదారులకు డ్రైనేజీలకు, మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందించాలని కోరారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరత తీవ్రంగా వేధిస్తుందని వెంటనే డాక్టర్లు నియమించి నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఆసుపత్రిలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చూడాలని, చర్ల మండలం బత్తినపల్లి గ్రామంలో మంజూరయిన 98 మంది అసైన్మెంట్ పట్టాదారు పాసు పుస్తకాలను వెంటనే లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దుమ్ముగూడెం మండలం ముల్కనాపల్లి గ్రామం గిరిజనులకు వారు సాగులో ఉన్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయవలసిందిగా, భద్రాచలం పట్టణం ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా కలెక్టర్‌ను కోరారు. భద్రాచలం గ్రామపంచాయతీ విభజన చట్టం గురించి కూలం కుశంగా చర్చించడం జరిగింది. వినతులకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వీటన్నిటిపై వెంటనే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, సరెళ్ల వెంకటేష్, రవి, బాబాజీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించిన బాలసాని

**భద్రాచలం, ఆగస్టు 16( మనం న్యూస్ ) :** పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పిలిచి భద్రాచల పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు సంబంధించిన పనులను మాజీ ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి బాలసాని లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ మధ్యకాలంలో 14:50 కోట్ల రూపాయలు జీవో తీసుకొచ్చిన భద్రాచలం సంబంధించిన పనులను పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారులను పిలిపించుకొని అంబేద్కర్ సెంటర్ నుండి కూనవరం రోడ్డు ఆర్టిఓ ఆఫీస్ వద్దకు, అంబేద్కర్ సెంటర్ నుండి రాజుపేట కాలనీ ఆంధ్ర బోర్డర్ వరకు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ భద్రాచలం పట్టణంలోని సంత జరిగే స్థలం నందు కూరగాయల మార్కెట్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షెడ్లు నిర్మించుటకు గాను స్థలమును పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఎస్టిమేట్లు త్వరగా వేసి పంపించవలసిందిగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి రాజేష్ రావు, భద్రాచలం ఎఇ వైశ్య నాయక్ ,వంశి దుమ్ముగూడెం ఏఈ శ్రీరాం నాయక్, భద్రాచలం గ్రామపంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు, భద్రాచలం మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు చింతాడ చిట్టిబాబు, అధికార ప్రతినిధి బల్లా రాంబాబు, మాజీ మండల అధ్యక్షులు యశోద నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**బూర్గంపహాడ్, ఆగస్టు 16 (మనం న్యూస్):** మలిదశ తెలంగాణలో ఆయన పాత్ర ఎనలేనిది ప్రజా ఉద్యమకారుడిగా ప్రజా కళాకారుడిగా ఆయన కు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పున్నంచందు బుధవారం బూర్గంపహాడ్ లో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు గద్దర్ జన్మస్థలమైన తూప్రాన్ లో, ట్యాంక్ బండపై విఠలావు అలియాస్ గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని గుర్తు ప్రభుత్వనికి చేశారు. గద్దర్ పేరిట ఒక స్మృతివనం ఏర్పాటు చేయాలని ప్రస్తుతం మెదక్ జిల్లాకు ఆయన పేరును పెట్టాలని తూప్రాన్ లో ఒక పెద్ద మీటింగ్ హాల్ కళాభవన్ ను జానపద కళాకారుల శిక్షణ కేంద్రం పెట్టాలని కోరారు.



## పల్లె పల్లెకు ఇందిరమ్మ బాటలో సున్నం నాగమణి

**దమ్మపేట, ఆగష్ట 16(మనం న్యూస్) :** దమ్మపేట మండలం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్ అధ్యక్షతన టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో గ్రామాలలో పల్లె పల్లెకు ఇందిరమ్మ బాట నిర్వహించారు. వడ్లగూడెం పంచాయతీ ముష్టిబండ పంచాయతీ కేంద్రంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నేర వేరస్తుందని గడపగడ పకూ వివరించారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, ఆడపిల్లలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి, వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స, అమరుల తల్లిదండ్రులకు రూ. 25 వేల పెన్షన్. అమరుల కుటుంబాల లో ఒకరికి ఉద్యోగం, తది తర హామీలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి. పొదిలి జ్యోతి, కూకలకుంట్ల నాగబాబు, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోకి తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, ఆగస్టు 16 (మనం న్యూస్ ) :** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి అనుచరుడు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోనున్నట్లు సమాచారం. ఆర్థిక మంత్రి హరీష్ రావు సమక్షంలో గురువారం ఆ పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తుంది. కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న తెల్లం బీఆర్ఎస్ జిల్లా నాయకులతో జరిపిన చర్చలు సఫలం కావడంతో తెల్లం గులాబీ కండువా తిరిగి కప్పుకునేందుకు అంగీకరించినట్లు సమాచారం. అయితే తెల్లం చేరిక విషయంలో బిఆర్ఎస్ అధిష్టానం తెల్లం రాజకీయ భవిష్యత్ కు భరోసా ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ మేరకు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ అనుచరులతో కలిసి బుధవారమే హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం.

## కార్మికుల సమస్యలపై 16 నుండి 25 వరకు ఆందోళనలు : ఇఫ్టూ




**ఇల్లందు, ఆగస్టు 16 (మనం న్యూస్):** ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో బుధవారం బయ్యా వరప్రసాద్ అధ్యక్షతన జిఎల్బి కేస్ బ్రాంచ్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు సెంట్రల్ ప్రధాన కార్యదర్శి జే సీతారామయ్య పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కార్మికులు అనేక రకాలైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సింగరేణిలో కార్మికసంఘాలగుర్తింపు కాలంపూర్తయినందునఅధికారులు ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన పద్ధతుల్లోవ్యవహరిస్తున్నారని,కార్మిక చట్టాలను గౌరవించి అన్ని కార్మిక సంఘాలతో సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు 16 నుండి 25 వరకు నిరసనలలో సింగరేణి గని కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2023 ఆర్థిక సంవత్సరానికి సింగరేణికి రూ.700కోట్లు లాభాలు వచ్చాయని ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ లాభాలకు 35 శాతం బోనసు ఇవ్వాలని, బదిలీ వర్కర్లు 190/240 మస్టర్లు భర్తీచేసిన వారందరినీ పర్మినెంట్ చేయాలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిఎల్ బికేఎస్.నాయకులుబయ్యావరప్రసాద్,బిఎన్.కాంతారావు,ధారావత్ సక్కు ,మంద లక్ష్మీనారాయణ, ఎండి.రాసుద్దీన్,బి.రామ్సింగ్,కొండపల్లి శీను, ఎల్.రవి పాల్గొన్నారు.

## గాంధీ సినిమాను ఉచితంగా చూపించేందుకు ఏర్పాట్లు

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 16 (మనంప్రతినిధి) :** గాంధీ సినిమాను అన్ని పాఠశాలల విద్యార్థులు ఉచితంగా వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. బుధవారం పాల్వంచ పట్టణంలోని వెంకటేశ్వర సినిమా థియేటర్ లో ప్రదర్శిస్తున్న గాంధీ సినిమాను విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ రోజు నుండి ఈనెల 24 వ తేదీ వరకు జిల్లాలోని 14 సినిమా థియేటర్లలో జాతిపిత మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. సినిమా థియేటర్లలో ఏర్పాట్లును విద్యా, తహసీల్దార్లు, ఎంపిడీవోలు, పోలీస్, మున్సిపల్ కమిషర్లు ఎప్పటికపుడు పరిశీలన చేయాలని చెప్పారు. జిల్లాలోని 14 థియేటర్లు లో ప్రతి రోజు 8 వేలకు. పైగా విద్యార్థులు వీక్షణకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు సినిమా ప్రారంభం అవుతుందని చెప్పారు. విద్యార్థులు క్షేమంగా తిరిగి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ నెల 20 తేదీ ప్రభుత్వ సెలవులలో మినహాయించి ఈ నెల 24 వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్నాహ్నం 1.30 గంటల వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యాలు తమ పాఠశాలల్లోని విద్యార్థులందరూ చిత్రాన్ని వీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా కో ఆర్డినేటర్ సైదులు, పాల్వంచ నాయబ్ తహసీల్దార్ వినయ శీల, ఎంఈఓ శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గుబాలిస్తున్న గులాబీ..

### 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



**ఇల్లందు, ఆగస్టు 16 (మనం న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ సమక్షంలో టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరాయి. ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పై పూర్తి భరోసాతో గత 30 సంవత్సరాలగా న్యూ డెమోక్రసీ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఈర్ల సోమయ్య సింగబోయిన నాగరాజు, నాన బాల లింగయ్య, బాసన బోయిన రమేష్, బండారి నరసయ్య,బింశి వెంకటేశ్వర్లు, తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు....

## 20 వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి



**ఇల్లందు ఆగస్టు 16 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణం పట్టణ ప్రజలకు మరింత దగ్గరైఎదుకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు బుధవారం ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా ఏడవ రోజు 20 వార్డులో చందు ఇంటి దగ్గర నుండి వార్డు అంతట పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే పరిష్కారమయ్యే సమస్యలు అప్పటికప్పుడే దగ్గరుండి సమస్యను పరిష్కరించారు. దీర్ఘకాల సమస్యలు పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకోవడం ద్వారా సమసపై అవగాహనతో పాటు ప్రజలతో ఆప్యాయత పెరుగుతుందని తెలిపారు. 20 వార్డులో నీటి సమస్య దశాబ్దాలుగా ఉందన్నారు మిషన్ భగీరథ వల్ల పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తున్నామని తెలిపారు. అక్కడక్కడ మిషన్ భగీరథ వారు తొవ్విన రోడ్లు కూడా త్వరలో వేపిస్తామని తెలియజేశారు. పింఛన్ల సంబంధించి పెండింగ్ లో ఉన్నాయని అవి ఈ దఫలో వచ్చేటట్టు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకు షావలి , స్థానిక వార్డు కౌన్సిలర్ మొగలి లక్ష్మీ కో ఆప్షన్ సభ్యులు నాగమణి , ఆర్ ఐ శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏఈ శంకర్ ఆయా సెక్షన్లకు సంబంధించిన అధికారులు సిబ్బంది వార్డు కమిటీ సభ్యులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు....

## ఇల్లందులో పేరుకే వంద పడకల హాస్పిటల్

### సౌకర్యాలు నిల్– రోగులు ఫుల్

### పివైఎల్ ఆధ్వర్యంలో సర్వే




**ఇల్లందు, ఆగస్టు 16 (మనం న్యూస్):** ఇల్లందులో పేరుకే వంద పడకల హాస్పిటల్ అని, సౌకర్యాలు లేవని పివైఎల్ నాయకులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో పివైఎల్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. 70 మంది వైద్యులకు 30 మంది మాత్రమే ఉన్నారని , వాళ్ళు కూడా కాంట్రాక్టు పద్ధతిలో ఉన్నారని తెలిపారు. అన్ని రకాల రక్త పరీక్షలు అక్కడే చేయాల్సి ఉండగా వారానికి ఒక్కసారి రక్త నమూనాలు కొత్తగూడెం పంపిస్తున్నారని, రోగులకి కూర్చోడానికి కనీస సరిపడా కుర్చీలు, హాల్ లేదని, ఏఎన్ఎం నర్సింగ్ పోస్ట్ లు 120 కావాలని, ఇంకా 70 పడకలు కావాలని, శవాలని భద్రపరిచే గది కూడా సరిగా లేదని, పోస్టుమార్టం చేయుటకు ఉద్యోగి కూడా లేక కూలి కి తీసుకొస్తున్నారని, డయాలసిస్ రోగులు అనేకమంది ఉన్నప్పటికీ 5 బెడ్ మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఎమ్ ఆర్ ఐ. స్కానింగ్ కూడా అందుబాటులో లేదని న్యూరాలజీ డాక్టర్స్ కూడా లేరని తెలిపారు. వెంటనే అన్ని సౌకర్యాలను కల్పించాలని ఇల్లందు పి వై ఎల్ రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు రాష్ట్ర పి వై ఎల్ రాష్ట్ర కమిటీ నాయకుడు మోతిలాల్ పేర్కొన్నారు.



## ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

**ఇల్లందు, ఆగస్టు 16 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని పాఠశాలలు కళా శాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధ వారం ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థుల తో సభ్యత నమోదు కార్యక్రమం చేసుకుంటామని అందులో భాగంగా సభ్యత నమోదు విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తున్న మాకు విద్యార్థులు మాకు ఇచ్చే ఒక చేయూతని అలాగే ఏఐఎస్ఎఫ్ చదువుతూ పోరాడు చదువుట పోరాడు అనే నినాదంతో విద్యార్థులను చైతన్యవంతం చేసి ఈ సమాజంలో మంచి నడవడిక కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేసే క్రమంలోనే ఈ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినయ్, కళ్యాణ్, శశాంక్, గణేష్, శివుడు, అక్షయ, దుర్గ, పాల్గొన్నారు.

## గద్దర్ పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలి

### బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ అలెం కోటి



**మణుగూరు, ఆగస్టు 16 (మనం న్యూస్) :** మణుగూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర విద్యార్థి అమరవీరుల స్తూపం వద్ద గద్దర్ అన్నకు సంస్మరణ సభను తెలంగాణ ఉద్యమకారులు ఏర్పాటు చేశారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ఇంచార్జీ అలెం కోటి హాజరై సంస్మరణ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ కాలుకు గజ్జ కట్టి మాటల ద్వారా పాటల ద్వారా యావత్ భారతదేశాన్ని ఉర్రుత లూగించిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని తెలంగాణ సాధించుటలో తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి,బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదనీ ఆయన మరణం యావత్ తెలంగాణ ప్రజలకు తీరని లోటని అన్నారు.గద్దర్ అన్న ఆశయాలు సాధించుకున్నప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని ఈ సందర్భంగా తెలియజేశారు.గద్దరన్న గుర్తుగా ఆయన పుట్టిన జిల్లాకు గద్దరన్న పేరు నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పీక మల్లేశం, బిఎస్పీ జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యమకారులు వివిధ పార్టీల నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి పనులపై

# ఎంఎల్ఏ వనమా సమీక్ష సమావేశం

– త్వరిత గతిన పనులు పూర్తి చేయాలి

– నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు

– కొన్ని శాఖల పనితీరు బాగాలేదు

– ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 16 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న, జరగబోయే అభివృద్ధి పనులపై ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు నియోజకవర్గ అధికారులతో కొత్తగూడెం క్లబ్ లో అన్ని శాఖల అధికారులతో బుధవారం సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో నిరంతరం శ్రమిస్తున్న వివిధ విభాగాల అధికారులకు సిబ్బందికి ముందుగా ఎంఎల్ఏ వనమా ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కొరకు 3 వేల కోట్ల రూపాయలను మంజూరు చేయించాను. ఆ నిధులను వివిధ అభివృద్ధి పనుల కొరకు కేటాయింపులు చేయడం జరిగిందని, ఆ పనులు కొన్ని పూర్తయ్యాయని కొన్ని పనులు నడుస్తూ ఉన్నాయి . కొన్ని పెండింగ్లో ఉన్నాయని వనమా తెలిపారు. ఆ పనులను వేగవంతంగా పూర్తి చేసి అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాల్సి ఉందని వనమా తెలిపారు. సిఎం కేసీఆర్ తనపై కొత్తగూడెం ప్రజలపై ప్రత్యేక గౌరవం అభిమానంతో తాను అడిగింది తడవుగా అడిగినన్ని నిధులను కేటాయిస్తూ తనను ప్రోత్సహిస్తున్న విషయం మీ అందరికీ తెలుసని వనమా తెలిపారు . ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కొత్తగూడెం నియోజకవర్గంపై సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ...

సిఎం కేసీఆర్ తనను లంచ్ కి స్వయంగా ఇంటికి రమ్మని పిలవడం జరిగిందని,ఈ లంచ్ మీటింగ్లో కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించడం జరిగిందని,తాను ఇక్కడ అన్ని విషయాలు వారికి తెలియజేశానని ఇంకా ఏం కావాలన్నా తనకు సహకరిస్తానని సిఎం హామీనిచ్చారని తెలిపారు. పాల్వంచలో కూడా కార్పొరేట్ హాస్పిటల్ లా 100 బెడ్స్ కావాలని, కోరగానే వెంటనే మినిస్టర్ హరీష్ రావుతో మాట్లాడి నీవు పాల్వంచ వెళ్లి 100 బెడ్స్ ఆసుపత్రిని ప్రారంభించాలని ఆదేశించారని వనమా తెలిపారు.తన నియోజకవర్గంలో నాలుగు మండలాలు ( సుజాతనగర్ , పాల్వంచ , లక్ష్మీదేవిపల్లి , చుంచుపల్లి ) ఉన్నాయని, ఆ ప్రాంతాల్లో ఇంటర్నల్ రోడ్స్ , బ్రిడ్జిలు , డ్రైన్లు కావాలని అడిగానని, వెంటనే 96 కోట్లు మంజూరు చేయాలని పంచాయతీరాజ్ పంచాయతీరాజ్ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్ రావును ఆదేశించారని వనమా తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వరదలు వచ్చి కొత్తగూడెం ముర్రేడు వాగుకు ఇరువైపులా ఉన్న ఇండ్లు దెబ్బతింటు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియపరచగా, వెంటనే స్మిత సబర్వాల్ తో మాట్లాడి వెంటనే 35 కోట్ల నిధులు జీవో విడుదల చేశారని వనమా తెలిపారు. ఇవన్నీ మన ప్రాంతం మీద అభిమానంతో సీఎం గారు చేశారని, నిధులు అయితే తీసుకువస్తున్నా , పథకాలైతే మంజూరు చేయిస్తాను . కాని వాటిని అమలుపరచడంలో కొన్ని శాఖలు సరిగా పనిచేయకపోవడం వల్ల అవి నత్తనడకగా నడుస్తున్నాయని ఎంఎల్ఏ వనమా బాధను వ్యక్తం చేశారు.

**చురుకుగా లేని శాఖలకు చురకలు ...**

పంచాయతీరాజ్ విభాగంలో అనేక పనులు పెండింగ్లో ఉన్నాయని, అవి ఎందుకు పెండింగ్లో ఉన్నాయి ? కారణమేమిటి ? ఎందుకు ఇలా జరుగుతుంది ? మంజూరైన పనుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు . ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఈఈ తన డిఈ , ఏఈ లతో సమీక్ష సమావేశం పెట్టి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని వనమా ఆదేశించారు.

ఆర్ అండ్ బి శాఖ వారు కూడా యాక్టివ్ కావాలని, వేపలగడ్డ దగ్గర బ్రిడ్జి వెంటనే పూర్తి చేయాలని, పాల్వంచలో ఉన్న రాజాపురం – యానంబైలు బ్రిడ్జి నత్తనడకగా నడుస్తున్నదని వెంటనే వచ్చే రెండు నెలలు లో పూర్తిచేసి ప్రారంభించాలని ఎంఎల్ఏ వనమా ఆదేశించారు. అదేవిధంగా కొత్తగూడెం బైపాస్ రోడ్డు పనులు ఎంతవరకు వచ్చాయి ? ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అదేవిధంగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని, అదేవిధంగా కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీకి చెందిన వివిధ అభివృద్ధి పనులు పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి , ఇరిగేషన్ , పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్లకు పనులు నిర్వహించే బాధ్యత ఇవ్వడం జరిగిందని, అవి కూడా వివిధ డిపార్ట్మెంట్ల వారు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇంతవరకు పనులు ఎందుకు ప్రారంభించలేదని ? కారణం ఏమిటని ? ఇది చాలా బాధగా ఉందని వనమా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇక ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చెక్ డాం ల కొరకు 100 కోట్ల నిధులను తీసుకొచ్చామని, ఆ చెక్ డాముల పనులు పూర్తయ్యాయా ? ఎందుకు ప్రారంభించుకోలేదు ? మొన్న నాగారం చెక్ డాం విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది , మరలా ఇప్పుడు 30 కోట్లతో 6 చెక్ డ్యాములు మంజూరయ్యాయని, మరలా మొర్రేడు బ్రిడ్జి రిటైనింగ్ వాల్ కోసం 35 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, వెంటనే టెండర్లు పెట్టి పనులు ప్రారంభించాలని వనమా ఆదేశించారు.

**కొత్తగూడెం – పాల్వంచలకు కోట్ల నిధులు ఇచ్చాం.....**

అలాగే పాత పాల్వంచ చెరువును ట్యాంక్ బండ్ గా చేయడానికి 10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, వెంటనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాలని, అలాగే ఇంకా ముఖ్య శాఖ మున్సిపాలిటీలు తెలంగాణ రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీకి యూనిఫాం కొత్తగూడెం – పాల్వంచ మున్సిపాలిటీలకు నిధులు తీసుకొచ్చా నని, కొత్తగూడెంకు 115 కోట్లు పాల్వంచకు 100 కోట్లు తీసుకువచ్చానని, నిధులు తీసుకొచ్చి చాలా రోజులైందని, టెండర్లు పెట్టడం లేట్ అయిందని భావిస్తున్నానని, మొత్తం సుమారు రెండు మున్సిపాలిటీలో 400 వరక్స్ ఉన్నాయని, వెంటనే పనులు ప్రారంభించాలని, ఎవరైనా పనులు ప్రారంభించుకుంటే కాంట్రాక్టర్లపై శాఖాపరమైన చర్చలు చర్యలు తీసుకోవాలని, ఇద్దరు కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వనమా సూచించారు.

కొత్తగూడెం నుంచి పాల్వంచ వరకు అంటే సుమారు 25 కిలోమీటర్ల మేరకు మనం సెంట్రల్ లైటింగ్ను ఏర్పాటు చేసుకున్నామని, ఇది హైదరాబాద్ – సికందరాబాద్ తర్వాత మన కొత్తగూడెం రెండో స్థానమని, ఇంకా పాల్వంచ – కొత్తగూడెం మున్సిపాలిటీలో సుమారు 20 కోట్లతో లైటింగ్ ఏర్పాటుకు కేటాయించామని, అవి వెంటనే ప్రారంభించాలని ఎంఎల్ఏ వనమా తెలిపారు.

**ప్రజలకు జవాబుదారీగా ఉండాలి ...**

ఇక పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ విషయానికి వస్తే, మిషన్ భగీరథ పనులు ఎంతవరకు వచ్చాయి ? పాల్వంచలోని గిరిజన ప్రాంతాలైన శేఖరం బంజ , ఎర్రగుంట , జగ్గు తండా , కేసిఆర్ నగర్ , రాజీవ్ నగర్ , పాలకోయ తండా , మంచికంటినగర్, గాంధీనగర్ , నవభారత్ ప్రాంతాల్లో మీరు గోదావరి జలాలు పోయిన నెల చివరిలో నీళ్లు ఇస్తామన్నారు . ఇప్పటిదాకా ఎందుకు ఇవ్వడం లేదు ? కారణం ఏమిటి ? వెంటనే ఈ నెల చివరి కల్లా నీళ్లు ఇవ్వాల్సిందేనని, రాత్రింబవళ్లు పనిచేయాలని, కాంట్రాక్టర్ను ఆదేశించాలని ఎంఎల్ఏ వనమా ఆదేశించారు. ఇంకా అనేక శాఖలలో పనులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని, మనం ప్రజలకు జవాబుదారులుగా ఉండాలని, నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదని, పనులు చురుకుగా చేయించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వనమా తెలిపారు. అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎవరు ఆశామాషిగా ఉండరాదని, తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ వచ్చిన తరువాత కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నదని, ఎవరైనా పనుల పట్ల అశ్రద్ధ వహిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని ఎంఎల్ఏ వనమా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సితాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, లక్ష్మీదేవిపల్లి ఎంపిపి భూక్యా సోనా, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రధానా సుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కుమారస్వామి పాల్గొన్నారు.

## యంజెఫ్ జాతీయ మహాసభను జయప్రదం చెయ్యండి

## యంజెఫ్ జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 16 (మనంప్రతినిధి) :** ఈ నెల 19 నా హైదరాబాద్ లో జరిగే మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (యంజెఫ్) జాతీయ మహాసభను విజయవంతం చెయ్యాలని యంజెఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ చెంగపొంగు సైదులు కోరారు. బుధవారం కొత్తగూడెం లో జరిగిన యంజెఫ్ సమావేశంలో వారు మాట్లాడారు. హైదరాబాద్ లో జరిగే యంజెఫ్ జాతీయ మహాసభలో మాదిగ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించానున్నట్లు తెలిపారు. ఈ మహాసభ కు అన్ని రాష్టాలకు చెందిన మాదిగ జర్నలిస్ట్ లు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభ కు ముఖ్య అతిధులగా యంర్ పిస్ వ్యవస్థాపకు లు మందా కృష్ణ మాదిగ తో పాటు మరి కొంత మంది ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో యంజెఫ్ సభ్యులు మేడి గుణ సురేష్, ఇల్లందుల దుర్గయ్య, వాసాల సంపత్, కాకటి బాబు, తాండ్ర రాజ్ కుమార్, ఉప్పరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏఎస్ఐ, హెడ్కానిస్టేబుల్స్ బదిలీల ప్రక్రియ : ఎస్పి వినీత్ జీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 16 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 26 మంది ఏఎస్సులు, 42 మంది హెడ్ కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా బదిలీ చేసినట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ జి బుధవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో పదవీకాలం ముగిసిన 26 మంది ఏఎస్సులు,42 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ బదిలీ ప్రక్రియను పూర్తి చేశారు.పోలీస్ శాఖలో సీనియారిటీ ప్రకారం ఈ బదిలీ ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. పోలీస్ శాఖలో దీర్ఘకాలంగా సేవలందిస్తూ ఈ బదిలీ ప్రక్రియలో పలు పోలీస్ స్టేషన్ లకు స్థానచలనం పొందిన ఏఎస్ఐ మరియు హెడ్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ బాధ్యతగా పనిచేస్తూ పోలీసులకు మరింత మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్

**(మొదటి పేజీ తరువాయి)**

విద్యార్థులకు క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు . హాస్టల్ నిర్వహణ తీరు అస్సలు బాలేదని , ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్ అని మళ్లీ తాను పరిశీలనకు వస్తానని మార్పు కనబడకుంటే చర్యలు తీసుకుంటానని వార్డెన్ను హెచ్చరించారు . ఎక్కడి నుండి వస్తారు , ఎందుకు స్థానికంగా ఉండటం లేదని , ఎవరొచ్చినా వార్డెన్ అందుబాటులో ఉండరట అంటూ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు . వైట్వాష్ వేయించినట్లు చెప్తున్నారు కానీ ఎక్కడా వేసిన దాఖలాలు లేవని వార్డెన్ను ప్రశ్నించగా బయట వేయించామని చెప్పగా బయట వేస్తే ఏం లాభం విద్యార్థులుండే గదులకు వేయించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో నాయబ్ తహసిల్దార్ వినయశీల తదితరులు పాల్గొన్నారు .

## ఓటు ప్రాముఖ్యతపై

**(మొదటి పేజీ తరువాయి)**

ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు ముద్రించి అందించాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని, ఆగస్టు 15 నాటికి మంజూరు చేసిన ఓటర్లు గుర్తింపు కార్డులు త్వరగా ముద్రణ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రింటర్లతో సమన్వయం చేసుకొని త్వరగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. జిల్లాలో మూడవ జెండర్ ఓటరు నమోదు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రెండవ విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల కంటే ముందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, రెండవ ఓటరు సవరణ షెడ్యూల్ పై సమాచారం అందించాలని, ఆగస్టు 21న విడుదల చేస్తామని, సెప్టెంబర్ 19 లోపు అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, తక్కువ ఓటింగ్ జరిగే ప్రాంతాలు, అక్కడ మెరుగుపరిచేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేశామని అన్నారు. లింగ నిష్పత్తి తక్కువ ఉన్న ప్రాంతాల్లో మహిళా ఓటర్ల నమోదుపై దృష్టిసారిస్తామన్నారు. స్వీప్ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపడతామన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మాస్టర్ ట్రైనర్ కె.శ్రీరామ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లం వెంకట్రావ్ పార్టీ మార్పుపై..

**(మొదటి పేజీ తరువాయి)**

క్యాడర్ వెంకట్రావుకు సహకరిస్తుందా లేదా అనేదే ప్రశ్నార్థకం. తెల్లం వెంకట్రావు 2014లో వైఎస్ఆర్సిపి పార్టీ తరపున మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. రాష్ట్ర విభజన తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అతనితోపాటు తన వర్గం కూడా టిఆర్ఎస్ లో కొనసాగింది. పార్టీ మారకపోతే బిఆర్ఎస్ నేనే ఎమ్మెల్యే అభ్యర్థిని అని తెలుసుకోవడం వెంకట్రావు పార్టీ మారటం రెండు నెలల్లోనే మరల బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వటం చూస్తూ ఉంటే ఇదంతా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యూహం లోనే భాగంగా అని ప్రజలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఉపాధ్యాయ ప్రమోషన్ లు,బదిలీలు చేపట్టాలి

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

**తొర్రూర్, ఆగస్టు 16( మనం న్యూస్):** కేసముద్రం మండల వనరుల కేంద్రంలో ఈ నెల 19,న,హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ అ పరిష్కృతం గా ఉన్న విద్యా రంగ,ఉపాధ్యాయ సమస్యల ను పరిష్కరించాలని,ప్రమోషన్ లు,బదిలీ లు చేపట్టాలని,జిఓ 317 బాధితుల ను స్థానికత ఆధారం గా వారి యొక్క సొంత జిల్లాల కు వెళ్లే విధంగా చూడాలని,పిఆర్ సి కమిటీ వేసి ప్రకటించాలని ఐఆర్ ను ప్రకటించాలని,బి.సి గురుకులాల లో పని చేస్తున్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు మిగత గురుకులాల ను మాదిరి గా సమయ పాలన ఉండే విధంగా చూడాలని, కస్తూర్బా పాఠశాల లో పని చేస్తున్న ఉపాధ్యాయినుల కు టైం స్కేల్ వర్తింప జేయాలని,మోడల్ స్కూల్ సమస్యల ను పరిష్కరించాలని,పండిట్ పిఇటి పోస్టుల ను అప్ గ్రేడ్ చేయాలని,వివిధ గురుకులా లలో పని చేస్తున్న వారికి హెల్త్ కార్డులు వర్తింప జేయాలని ఈ సందర్భంగా,కోరారు.కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమ నరసయ్యాచారి, కేసముద్రం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల శ్రీనివాస్ మండల రాజు, ఉపాధ్యాయులు,ఓమా.సంతోష్,సామల.రమేష్,తదితరులు,పాల్గొన్నారు.

# రైతన్నలకు వరం వ్యవసాయ రుణమాఫీ

## ముఖ్యమంత్రి వర్యులకు రుణపడి ఉంటాం

## సొసైటీ చైర్మన్ బిక్కసాని



**బూర్గంపహాడ్ ఆగష్టు 16 ( మనం న్యూస్) :** రాష్ట్రంలో రైతన్నలకు దేశం గర్వించదగెలా రుణమాఫీలు పలు పథకాలు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి రుణపడి ఉంటాం సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం లి' బూర్గంపహాడ్ సంఘము నందు గతంలో 429 మంది సభ్యులు 1,23,96,702 రూ' లు రుణమాఫీ లబ్ది పొందేరు.ప్రస్తుతం 356 మంది సభ్యులు 1,43,45,175 రూ' లు రుణమాఫీకి అర్హులు అయ్యారు

ప్రస్తుతం రుణమాఫీ అర్హులు అయిన పేర్ల జాబితా సంఘ కార్యాలయము లో నోటిస్ బోర్డ్ నందు కలదు అని అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు తెలియజేసారు. కార్యాలయం కి వచ్చే ముందు రైతులు వారి యొక్క పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు తెచ్చుకొగలరని,మాఫీ అయిన వారికి మరల వెంటనే కొత్త రుణాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నాం అని ఆయన తెలిపారు.రైతుని రాజుగా చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి కి రైతు సోధరులం అందరం రుణపడి ఉంటాం. తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఎ రాష్ట్రంలో రైతన్నలకు ఇలాంటి అవకాశాలు లేకపోయాయి అని ఆయన ధీమా వ్యక్తం చేశారు . మనకి ముఖ్యమంత్రి వర్యులు ఇచ్చిన ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇప్పటికే నూతన చైర్మెన్ బిక్కసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపు 2 ఏళ్ళలోనే 1400 మంది కి పైగా రైతన్నలు సహకార సంఘం ఆధ్వర్యంలో రుణాలు పొందారు. మండలంలోని బూర్గంపహడ్,మోరంపల్లి బంజర,ఇరవెండి కేంద్రాలలో రైతన్నలకు ఎరువులు పంపిణీ 24 గంటలు అందుబాటులో ఉంచుతున్న సహకార సంఘం దీంతో రైతన్నలు గతంలో ఎరువుల కోసం క్యూ లైన్లలో ఉండాల్సిన అవసరం లేదు ఎరువులను వెంటనే పొందవచ్చు అని ఆయన అన్నారు.

# నిరుపేద చదువుల తల్లికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

**భద్రాచలం, ఆగస్టు 16( మనం న్యూస్ )**లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో సారపాక గాంధీ నగర్ కు చెందిన పి రమ్య తండ్రి కీ పక్షవాతం తల్లి కూలి పని చదివించలేని ఆర్థిక స్తోమత లేక చదువు మానేసిన పరిస్థితుల్లో కాకతీయ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదువు కోసం లయన్స్ క్లబ్ 14,500 రూపాయలను ఆర్థిక సహకారం చేయడం జరిగింది .గడిచే మూడు సంవత్సరాలుగాను చదువు నిమిత్తం దత్తత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ టాలెంట్ ఉండి ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులు, విద్యార్థులకు లైన్స్ క్లబ్ చేయూతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుండు శరత్, కోశాధికారి జి భరత్ కుమార్ ,వై సూర్యనారాయణ, జిఎస్ శంకర్రావు,ఎండి అలీ ఖాన్ ,డాక్టర్ సుదర్శన్ రావు, డాక్టర్ జయ భారతి, జక్కం ప్రసాద్ ,గంటా రామారావు, రంగారెడ్డి ,బి హరిచంద్ర నాయక్, తిప్పన సిద్ధులు,బోనాల సూర్యనారాయణ, అడబాల వెంకటేశ్వరరావు, పద్మనాభుని శ్రీనివాసరావు,దోసపాటి రాము, తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే నిరవధిక సమ్మె

## – రెండో ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించేవరకు సమ్మెను కొనసాగిస్తాం
## – ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్
## – జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టిన రెండో ఏఎన్ఎంలు



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 16 (మనంప్రతినిధి) :** నాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రెండో ఏఎన్ఎంలు నిర్వహించిన దశలవారీ ఆందోళనలు, పోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంవల్లే రెండో ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె పోరాటానికి పూనుకోవాల్సివచ్చిందని, ఏది రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ స్పష్టం చేశారు. క్రమబద్ధీకరణ, ప్రభుత్వం జారీచేసిన ఉద్యోగ ప్రకటన మార్పు, ఉద్యోగ భద్రత డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎంలు బుధవారం నుంచి విధులు భాస్కరించి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. సమ్మె ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన శిభిరం ప్రారంభించారు. శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం నరాటి ప్రసాద్ మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా భారిన పడి మత్యువాతపడ్డారన్నారు. ఇలాంటి రెండో ఎన్ఎంలు తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం స్పందించకపోగా ఉద్యమాలని అణచివేసే కుట్రలకు పాల్పడుతోందని అన్నారు. ప్రభుత్వం టిపిపిఎస్సి ద్వారా విడుదల చేస్తున్న ఉద్యోగ ప్రకటనలో రెండో ఏఎన్ఎంలకు వెయిటేజ్ తగ్గిస్తూ అన్యాయం చేస్తున్నారని, వీరికి వ్యతిరేకంగా విడుదల చేసిన ఉద్యోగ ప్రకటనను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు జిపి కార్యదర్శులను క్రమబద్ధీకరించి, మిడ్డేమీల్స్, అంగన్వాడీ తదితర స్కీమ్ వర్కర్లకు వేతనాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం రెండో ఏఎన్ఎంల పట్ల ఎందుకు వివక్షత చూపుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగివచ్చేవరకు సమ్మెను నిరవధికకంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు బల్లా సాయికుమార్, వేల్పుల మల్లికార్జున్, ఎండి యూసుఫ్, రెండో ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎండి. సజ్జు బేగం, ప్రధాన కార్యదర్శి బానోత్ ప్రియాంక, జిల్లా నాయకులూ కౌసల్య, అరుణ, రాములమ్మ, పార్వతి .పుష్ప, బాల నాగమ్మ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రాములు నాయక్

## – పార్టీ అండగా ఉంటుందని భరోసా



**ఏన్కూరు, ఆగస్టు 16(మనం న్యూస్):** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ పరామర్శించారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిగొండ నాగేశ్వరరావు మాతృమూర్తి ముదిగొండ శేషమ్మ మృతి చెందగా ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శేషమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా క్యాన్సర్ తో మృతి చెందిన కూరాకుల నర్సింహారావు ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఇటీవల అనారోగ్య బారిన పడి కోలుకున్న లేళ్ల లక్ష్మయ్యను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, జిల్లా నాయకులు పసుపులేటి మోహనరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భూక్య లాలు నాయక్, రైతు సమితి అధ్యక్షులు మేడ ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షులు పూర్ణకంటి మైసారావు, సొసైటీ డైరెక్టర్ వర్ధబోయిన శ్రీను, నాయకులు భూక్యా బాలాజీ, పఠాన్ మజీద్ ఖాన్, పట్టణ అధ్యక్షులు

# మిరప నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించాలి



**మధిర,ఆగస్టు16(మనం న్యూస్):** మిరప నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించటం ద్వారా మంచి దిగుబడి వస్తుందని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి అనసూయ తెలిపారు.మధిర వ్యవసాయం మార్కెట్ యార్డ్ నందు రైతు వేదికలో ఉద్యాన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిరప నారు పెంచే నర్సరీ దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రైతులు లైసెన్సు పొందిన నర్సరీ దారుల నుంచి మాత్రమే నారు కొనుగోలు చేయాలని చెప్పారు. సరైన ధరలకే రైతులకు మొక్కలను అమ్మాలని సూచించారు. నర్సరీదారులు అమ్మకాలు, కొనుగోళ్లు పకడ్బందీగా లెక్క ప్రకారం జరగాలని సూచించారు. నర్సరీలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు.రైతులకు ఆరోగ్యవంతమైన, నాణ్యమైన నారును అందించడం వల్ల అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ,నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి నగేష్,వ్యవసాయ శాఖ ఏడి, ఏవోలు, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

# వైరాలో మాదిగ జర్నలిస్టు ఫోరం నియోజకవర్గ సమావేశం

**వెరా రూరల్, ఆగష్టు 16(మనం న్యూస్):** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోగల ఎన్వీఎస్ గార్డెన్ నందు బుధవారం ఆదూరి ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గ మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆదూరి ప్రభాకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాలేదని,2014 టిఆర్ఎస్ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు కెసిఆర్ ఏహామీలు అయితే ఇచ్చారో మొదటి విడత ముఖ్యమంత్రి హాయంలోనూ,రెండో విడత ముఖ్యమంత్రి పూర్తవుతున్న సమయంలోను అమలు కాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈనెల 19న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగే మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి మాదిగ జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ మాదిగ జర్నలిస్టులు పాల్గొన్నారు

# విద్యా కేంద్రంగా మహబూబాబాద్

**– జిల్లా బైక్ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు యువత**
**–ర్యాలీలో బైక్ పై మంత్రి సత్యవతి రాథోడ్, శాసన సభ్యులు శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు**
**– నెహ్రూ సెంటర్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**
**– బాణాసంచా పేల్చి సంబరాలు**





**మహబూబాబాద్, ఆగస్టు 16(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఇంజనీరింగ్ కాలేజ్, హార్టీ కల్చర్ డిగ్రీ కళాశాల మంజూరును స్వాగతిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలుపుతూ గిరిజన స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఎంపి కవిత జడ్పి చైర్ పర్సన్ బిందులు బుధవారంనాడు జిల్లాలో భారీ బైక్ ర్యాలీ. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ జిల్లా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కి మహబూబాబాద్ జిల్లా మీద ప్రత్యేక ప్రేమతో ఇంజనీరింగ్ కాలేజ్ ను మంజూరు ఇచ్చారనిఈ ఏడాది నుండి విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభించుకుంటున్నాట్లు మంత్రి తెలిపారు.ఐదు కోర్సులతో తరగతులకు 60 మంది చొప్పున 300 మందికి అవకాశం కల్పిస్తున్నామనినూతన ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం ప్రారంభించుకున్నామని దానికి అనుబంధంగా ఎంబీఏ కోర్సును వారం రోజుల్లో తీసుకొస్తాన్నట్లు మంత్రి అన్నారు. జిల్లాలో 500 కోట్లతో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ని ఏర్పాటు చేసుకున్నామనిగత పాలకుల నిర్లక్ష్యం వల్ల మారుమూల ప్రాంతమైన ఎంతో మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యారని అలాంటి పరిస్థితులకు స్వస్తి చెప్పి మానుకోటను జిల్లాగా చేసి విద్యా కేంద్రంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు.గతంలో మహబూబాబాద్ జిల్లాలోని విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఇప్పుడు జిల్లాలోనే ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించామన్నారు.రాష్ట్రంలో మూడో సారీ వచ్చేది కేసీఆర్ సర్కారేననిరాష్ట్రంలో బీఆర్ఎస్ కు తిరుగులేదని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు స్థానం లేదని అన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ మార్కు పాలన కొనసగుతున్నదనిరైతులకు రైతుబంధు రైతు రుణమాఫీ చేస్తూ రైతులకు అండగా నిలిచారన్నారు.మానుకోట అభివృద్ధి ప్రజల కళ్ళ ముందు కనిపిస్తున్నదని జిల్లాలో 300 పడకల ఆసుపత్రిలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు మూడవ సారీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు.ఈ ర్యాలీలో జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్, విద్యార్థులు, యువత ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల సాధనే ధ్యేయంగా ఉద్యమం‘

## అఖిల పక్ష నాయకులు...



**బయ్యారం, ఆగష్టు 16,(మనం న్యూస్) :** సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం ను పూర్తి చేసి ఇల్లందు నియోజక వర్గం లోని మండలాలకు సాగునీరు అందించేందుకు గోదావరి జలాల సాదనే ధ్యేయంగా ఉద్యమిస్తామని అఖిల పక్ష నాయకులు అన్నారు. బుధవారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం లో అఖిలపక్షం ఆధ్వర్యం లో గోదావరి జలాల సాధన కోరుతూ సదస్సు జరిగింది. ఈ సదస్సు లో సి పి ఐ ఎమ్ ఎల్ రాష్ట్ర నాయకులు జె. సీతారామయ్య, సి పి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండా రాజన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, సి పి ఐ ఎమ్ ఎల్ ప్రజా పంథా నాయకులు జగ్గన్న, ప్రతిఘటన నాయకులు ఎస్ కె సైదులు, టి డి పి నాయకులు మిరియాల చంద్రయ్య మాట్లాడారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె సి ఆర్ హామీల్లో భాగంగా సీతారామ ప్రాజెక్ట్ కు 2016 లో రోళ్ల పాడు దగ్గర శంఖుస్థాపన చేసి ఎనిమిది ఏళ్లు గడిచినా ప్రాజెక్ట్ పనులు ప్రారంభించక పోవడం సిగ్గు చేటన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ను పూర్తి చేసినట్లైతే ఇల్లందు నియోజక వర్గంలోని బయ్యారం, గార్ల, ఇల్లందు, టేకులపల్లి, కామేపల్లి మండలాల్లోని సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా రోళ్ల పాడు ప్రాజెక్ట్ డి అర్ ఎస్ లో ఉన్నప్పటికీ ప్రాజెక్ట్ డిజైన్ మార్చి భక్త రామదాసు ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను పాలేరు కు తరలించేందుకు మూడు కాలువల పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ సీతారామ ప్రాజెక్ట్ పనులు ఎక్కడ వేసిన గొంగళి చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందించడం లో ఇల్లందు నియోజక వర్గం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతుంది అన్నారు.ఈ ప్రాంత ప్రజా ప్రతినిదులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను చూసుకోవడం తప్ప సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. లక్షల కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నీ నిర్మించిన పాలకులు ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆకలి గోడును పట్టించుకోకపోవడం లోనున్న ఆంతర్యమేమిటో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం, ఇల్లందు నియోజక వర్గానికి గోదావరి జలాలను సాధించేందుకు చేపట్టే ఉద్యమంలో ప్రజలు, రైతులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సు లో సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, మాదంశెట్టి నాగేశ్వర్ రావు, రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, సీ పీ ఎం నాయకులు వల్లాల వెంకన్న, చంటి, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస రెడ్డి, కేతమళ్ల, సీ పి ఐ ఎం ఎల్ ప్రజా పంథా నాయకులు బిళ్ళకంటి సూర్యం, సీ పీ ఐ ఎం ఎల్ ( వై కె) తోకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగ అవార్డు పొందిన ఎంపిడిఒ, ఏఓ, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం





**గార్ల ఆగస్టు 16(మనం న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని గార్ల మండలంలో ఎక్కువ మంది కూలీలకి ఉపాధి హామీ పథకం కింద పని దినాలను చూపించిన ఎంపిడిఒ రవీందర్ కు వ్యవసాయ రంగంలో రైతులుకు ఉత్తమ సేవలు అందించిన మండల వ్యవసాయ అధికారి రామారావు ఉత్తమ అడ్మినిస్ట్రేషన్ కేటగిరీలో ఆశ్రమ పాఠశాల హెచ్. ఎం కోటేశ్వరీలకు జిల్లా ఉత్తమ ఎంపిడిఒ ఏఓ అడ్మినిస్ట్రేషన్ అవార్డు ప్రశంస పత్రాలని మంగళవారంనాడు రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఐటిడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా బుదవారంనాడు జిల్లా ఉత్తమ ఎంపిడిఒ ఏఓ అడ్మినిస్ట్రేషన్ అవార్డు పొందిన రవీందర్ రామారావు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరీలను మండల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందించారు.

# నెహ్రూ విగ్రహ పునర్నిర్మాణానికి పనులు

## మనం కథనానికి స్పందన



**గార్ల ఆగస్టు 16(మనం న్యూస్):** ఆగస్టు 13వ తారీఖున మనం దిన పత్రికలో నెహ్రూ విగ్రహానికి మోక్షమెన్నడు అనే కథనం ప్రచూరితం కావడంతో స్పందించిన మండల కాంగ్రెస్ నాయకులు బుధవారంనాడు నెహ్రూ విగ్రహ పునఃనిర్మాణానికి పనులు ప్రారంభించారు.

# వాజ్ పాయ్ సుపరిపాలన చిరస్మరణీయం..



**తొర్రూర్, ఆగస్టు 16( మనం న్యూస్):** భారత మాజీ ప్రధాని,భారత రత్న, స్వర్గీయ శ్రీ‘అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఈరోజు తొర్రూరు లో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి లాంటి అత్యున్నత పదవిలో ఉండి కూడా కనీసం సొంత ఇల్లు కూడా లేనటువంటి నిఖార్సయిన రాజకీయ నాయకుడు అటల్ బిహారీ వాజపేయి అని తెలిపారు.విలువలతో కూడిన రాజకీయాలకు చిరునామాగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు.భారత ప్రధాని గా వాజ్ పాయ్ దేశంలో అభివృద్ధి ని పరుగులు పెట్టించారు అని తెలిపారు.టెలీ కమ్యూనికేషన్ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి సెల్ ఫోన్,ఇంటర్ నెట్ వంటి వాటిని ఈదేశంలో ప్రవేశపెట్టిన ఘనత వాజ్ పాయ్ కి దక్కింది అని తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో సఢక్ యోజన పేరుతో రహదారుల నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం స్వర్ణ చతుర్భుజ రహదారుల నిర్మాణం చేపట్టి సుపరిపాలన అందించారు అని తెలిపారు.ఆయన సేవలు చిరస్మరణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి,జలగం వెంకన్న,పైండ్ల రాజేష్,సి.హెచ్.విజయ్ కుమార్,నూకల నవీన్,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

# గృహాలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కై ఇంటింటి సర్వే

## –ఎంపిడిఓ విజయలక్ష్మి, అధికార బృందం



**దంతాలపల్లి, ఆగస్టు16 (మనం న్యూస్) :** మండలం లోని దొనకొండ, వేములపల్లి,దాట్ల,వాల్యా తండా పలు గ్రామాల్లో ఎంపిడిఓ విజయలక్ష్మి, మరియు అధికారులు డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్య బీరిశెట్టి గూడెం,బోడ్ల గ్రామాలు,ఇరిగేషన్ ఏ ఈ మౌనిక వేములపల్లి గ్రామాల్లో బృందాలుగా విడివిడిగా గ్రామాల్లో గృహాలక్ష్మి ధరకాస్తు దారుల ఇంటిని సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారుల ఎంపిక కొరకు పారదర్శకొగా ఎంపిక జరిగేవిధంగా, అధికారులంతా బృందాలుగా ఏర్పటై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలియజేసారుఈ కార్యక్రమంలో దొనకొండ కార్యదర్శి విజయ్ కుమార్,కృష్ణ,మల్లికార్జున్,కోటేష్,మధు, తదితరులు పాల్గొన్నారు

# నల్ల బెల్లం తరలిస్తున్న ముఠా అరెస్టు

## అక్రమ దందాలను సహించేది లేదు : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మహబూబాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మూడు మండల కేంద్రాలలో టాస్కోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించి 15 లక్షల 70 వేల విలువగల 157 క్వింటాల నల్లబెల్లాన్ని 3.50 క్వింటాల పట్టిక 25 లీటర్ల గుడుంబాను రెండు డీసీఎం వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్పీ మాట్లాడుతూ. మహబూబాబాద్ జిల్లాలో అక్రమ వ్యాపారాలకు తావు లేదని హెచ్చరించారు. అక్రమ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అక్రమ కార్య క్రమాలను ఆర్గనైజింగ్ చేసిన వారిని గుర్తించి వారిపై పిడిఎఫ్ కూడా నమోదు చేస్తామన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది అప్రమత్తమై నిఘా పెట్టామని అన్నారు.కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నమ్మదగిన సమాచారం రావడంతో జిల్లా టాస్క్ పోర్సు మరియు కురవి ఎస్సై తన సిబ్బంది కురవి సెంటర్లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో ఏపీ 35 డబ్ల్యు6339 నెంబర్ గల లారీ రావటం జరిగింది. వెంటనే పోలీస్ వారు లారీని ఆపుటకు ప్రయత్నించగా వారిని చూసి లా నుండి దిగి ఇద్దరూ వ్యక్తులు పారిపోతుండగా, వారిలో ఒక్కరు పట్టుబడడం జరిగిందన్నారు. ఒక్కరు పరారీలో ఉన్నారు అని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన చల్ల ఉపెందర్ మరియు చల్ల నాగరాజు ముఠాగా ఏర్పడి నల్లబెల్లం వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని కొన్ని రోజులుగా లారీల్లో బెల్లం లోడు తీసుకొనివచ్చి మహబూబాబాద్ జిల్లా పరిసర ప్రాంతాలలో అమ్మి అధిక మొత్తంలో అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారని, అదే క్రమంలో ఇద్దరూ కలిసి చిత్తూరు కు వెళ్లి అక్కడ నల్లబెల్లం 240 బస్తాలు కొనుగోలు చేసి లారీలో లోడ్ చేసుకొని మహబూబాబాద్ వైపు వస్తుండగా సిరోలు పోలీసు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసు వారు కలిసి పట్టుకొని 120 క్వింటాల నల్లబెల్లం 15 లీటర్ల గుడుంభా, రెండు క్వింటాల పట్టిక తో సహా లారీని సీజ్ చేసి, ఒక్కరిని అదుపులో తీసుకొని కేసు నమోదు. చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన నల్లబెల్లం విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 12 లక్షలు ఉంటుందన్నారు. అదేవిధంగామహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదే రోజు తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం పై మహబూబాబాద్ రూరల్ ఎస్ ఐ తన సిబ్బందితో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అయోధ్య స్టేజి సమీపంలో తనిఖీలు నిర్వహించగా తెలంగాణ ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం 14 బస్తాలు (7 క్వింటాళ్ళు), 20 కిలోల పటిక స్వాధీనం చేసుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసి ఒక్కరిని అరెస్ట్ చేయగా ఒక్కరు పరారిలో ఉన్నారన్నారు.వీటి విలువ 70,000/- ఉంటుందని తెలిపారు.అదే రోజు తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం పై కేసముద్రం ఎస్సై తన సిబ్బందితో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధి లోని బెరువాడ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించగా ఒక డీసీఎం (టీఎస్ 12 యు డి 9180) లో నల్లబెల్లం 60 బస్తాలు ( 30 క్వింటాళ్ళు), 2 బస్తాల పటిక ( 1 క్వింటా ) మరియు 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ముగ్గురు పై కేసు నమోదు చేసి ఒక్కరిని అరెస్ట్ చేయగా ఇద్దరు పరారిలో ఉన్నారని తెలిపారు వీటి విలువ 3,00,000/- ఉంటుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఖమ్మం రూరల్ జిల్లా మంగలి గూడెం కు చెందిన లారీ డ్రైవర్ చల్లా నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల చిన్న జగంపేట గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ చందక వీర వెంకటరమణ,మహబూబాబాద్ జిల్లా భజన తండా కు చెందిన గుగులోతు నెహ్రూ ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం కామగిరి గ్రామానికి చెందిన చల్లా ఉపేందర్,2. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పేరు వాడ కు చెందిన బోడ సాగర్, . మహబూబాద్ మండలం గ్రామానికి చెందిన చూక్య సురేష్,లు పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి సత్యనారాయణ సిఐ రమేష్ లు పాల్గొన్నారు. నేరస్తులను పట్టుకోవడంలో పాల్గొన్న మహబూబాబాద్ టాస్క్ ఫోర్స్. ఇన్స్పెక్టర్ ఇ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఎస్పీలు నరేష్, మురళీధర్ రాజ్, కురవి ఎస్సై గోపి, మహబూబాబాద్ రూరల్ ఎస్సైరామ్ చరణ్, కేసముద్రం ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ ఎం కోటేశ్వరరావు, కె రామకృష్ణ, బి వీరస్వామి, లను అభినందించి, రివార్డ్ అందజేసారు.

# పాఠశాలల దత్తతకు దాతలు ముందుకు రావాలి....



**కురవి ఆగస్టు, 16.(మనం న్యూస్) :** ఆర్థికంగా పురోగతి చెందిన వారు విద్యను బలోపేతం చేసేందుకు పాఠశాలలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.బుధవారం కలెక్టర్ కురవి మండలంలోని మోదుగుల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల దాతలు ప్రమీల, చంద్రయ్య లు అందించిన 32 సైకిళ్లను అర్హులైన విద్యార్థినులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉన్న ఊరు కన్న తల్లి లాంటిదని, ఆయా గ్రామాలలో పాఠశాలల అభివృద్ధి కి చర్యలు తీసుకుంటున్నందున తల్లి రుణం తీర్చుకునేందుకు దాతృత్వాని చాటుకునేందుకు, చక్కని అవకాశం వచ్చిందన్నారు.ప్రభుత్వ పరంగా పాఠశాల అభివృద్ధికి తమవంతు కర్తవ్యంగా చర్యలు తీసుకుంటా మన్నారు.పాఠశాల కాంపౌండ్ వాల్ ను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వారంలోగా చేపడతామని అందుకు నిధులు వెచ్చిస్తామన్నారు.ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందు కృషిచేయాలన్నారు.నిరుపేద విద్యార్థినులకు నాణ్యమైన విద్య అభ్య సించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు కూడా విద్యార్థులు చదవాలన్నారు.ప్రభుత్వం ఉన్నత విద్య అభ్యసించేందుకు ఉచితంగా వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నందున నాణ్యమైన విద్యను అభ్యసించాలన్నారు.అనంతరం దాత వేమిశెట్టి ప్రమీల చంద్రయ్య ల తో పాటు వారికి విద్య నేర్పిన గురువు గాలి రామారావులను కూడా కలెక్టర్ పూలదండ వేసి శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య మాట్లాడుతూ... విద్యార్థుల నాణ్యమైన విద్యకు ఉపాధ్యాయులే ముఖ్య భూమిక పోషించాలన్నారు. పోటీ తత్వమే వారిలో ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు విద్య తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఆర్డీవో అలివేలు మాట్లాడుతూ... ఆడపిల్లల విద్య కొనసాగేందుకు సైకిళ్ళు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు ఒకప్పుడు ఆడపిల్లలు చదువుకు ఎన్నో ఆటంకాలు ఏర్పడేవని వాటన్నింటిని అధిగమిస్తూ ప్రభుత్వం దాతల ప్రోత్సాహం అందిపుచ్చుకొని సమాజంలో దూసుకొస్తున్నారని వారికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అర్చన ,వంశీ, పిల్లల తల్లిదండ్రులు వెంకన్న ,పలువురు పాఠశాల ఘన కీర్తిని కొనియాడారు. ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామని తమ బాటలోనే తోటి విద్యార్థులు కూడా నడవాలన్నారు. పాఠశాలను ఆదర్శ పాఠశాలగా గుర్తింపు తెస్తామన్నారుఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు ఎంపీడీవో సరస్వతి తాసిల్దార్ రఫీ ఎంపీటీసీ కవిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ దాతలు ఉప్పల వెంకటేశ్వర్లు సైన్స్ ఉపాధ్యాయులు అప్పారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా సతీష్ ఏకగ్రీవ ఎన్నిక



**పెద్దవంగర, ఆగస్టు 16, (మనం న్యూస్):** మండలంలోని కొరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా దురుసోజు సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దోనాల కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఊట్ల రామ్ రెడ్డి, కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతన అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ పార్టీలో నిరంతరం కష్టపడే వారికే పదవులు దక్కుతాయని, ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు రంగు మురళి, తోటకూరి శ్రీనివాస్, వేణు, సతీష్, జలాలుద్దీన్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దుగ్యాల శ్రీనివాస్ రావు జయంతి



**తొర్రూర్, ఆగస్టు 16 (మనం న్యూస్):** దుగ్యాల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం రామ సహాయం కిషోర్ రెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు స్థానిక విశ్రాంతిభవనం ముందు పాలకుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దుగ్యాల శ్రీనివాసరావు జయంతిని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ సహాయం కిషోర్ రెడ్డి జిల్లా రైతు సమన్వయ సభ్యులు పాల్గొని వారు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలను మరియు కార్యకర్తకు అండగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారు తొర్రూర్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు నాణ్యమైన కరెంటును రైతులకు అందించాలనే ఉద్దేశంతో ఎక్కువ సంఖ్యలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి చెన్నూరు నియోజకవర్గం లో విద్యాభివృద్ధి కోసం చెట్ల కింద బడులు నిర్వహించోదని అనేక అదనపు తరగతి గదులు నిర్మించి విద్యా అభ్యున్నతికి పాల్పడినాడు వారు భౌతికంగా మన మధ్య లేకున్నా వారి యొక్క సేవలు ఈ నియోజకవర్గానికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేశం మిట్టగోల లక్ష్మణ్ శ్రీను రాజు కిరణ్ వేణు శ్రీనాథ్ మరియు దుగ్యాల అభిమానులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మానుకోటలో టిఆర్ఎస్ హల్ చల్




**మహబూబాబాద్, ఆగస్టు 16 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ హల్చల్ సృష్టించింది. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ సెంటర్లో 18 ఫీట్ల సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్రేన్ సహకారంతో గజమాల వేసి మంత్రి సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాలాభిషేకం చేశారు. భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తూ బిఆర్ఎస్ కు తిరుగు లేదంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని అందులో విభేదాలు వర్గాలు లేవని నిరూపించేందుకు ర్యాలీ నిదర్శమని తెలుస్తుంది. మహబూబాబాద్ జిల్లా సంపూర్ణ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి ఫలితమేనని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జడ్పీ చైర్పర్సన్ ఆంగోత్ బిందు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ ఫరీద్ మారినేని వెంకన్న టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు మక్కువ ప్రేమతో జిల్లా లో హార్టికల్చర్ డిగ్రీ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల మెడికల్ కళాశాల లు ఇచ్చినందుకు సీఎం కృషి కేసీఆర్కు రుణపడి ఉంటామని జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ఓటు హక్కు మన జన్మ హక్కు...

**మహబూబాబాద్ ఆగస్టు 16(మనం ప్రతినిధి):** ఓటు హక్కు నా జన్మ హక్కు అని 18 సంవత్సరములు నిండిన యువత ఎలుగెత్తి చాటాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు.బుధవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో 18 సంవత్సరంలో నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడంపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరముల యువత ఓటు హక్కు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు 17 సంవత్సరంలో నుండి 25 సంవత్సరముల యువతతో పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి బస్టాండు నర్సంపేట జంక్షన్ బైపాస్ రోడ్ ఇల్లందు రోడ్డు జంక్షన్ మున్సిపాలిటీ అండర్ బ్రిడ్జి తిరిగి డిగ్రీ కళాశాల వరకు భారీ ఎత్తున ఈనెల 19వ తేదీన 5కే రన్ చేపడుతున్నామని తెలిపారు. ప్రతి జంక్షన్ వద్ద త్రాగునీరు డిజె సౌండ్ సిస్టం టి ఎస్ ఎస్ కళాకారులతో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ప్రతి జంక్షన్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు 108 వాహనం ర్యాలీలో ఉంటుందన్నారు.ఈ 5కే రన్ ర్యాలీలో పోస్టర్లు ఫ్ల కార్డులతోటి ఫ్లెక్సీలతోటి కరపత్రాలు నినాదాలతో పట్టణం మారుమోగేలా ఓటు హక్కు పై అవగాహన కొరకు విస్తృత ప్రచారం చేపడతావన్నారు.ర్యాలీలో పాల్గొనే వారికి టి షరట్స్ అందజేయడం జరుగుతుందన్నారు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ఓటు హక్కుకు అర్హత పొందిన 18 సంవత్సరములు తప్పనిసరిగా పాల్గొనాలని 17 సంవత్సరంలో వారి నుండి 25 సంవత్సరముల వారి వరకు ఈ ర్యాలీలో పాల్గొనవచ్చునన్నారు ఇదే విధంగా మరిపెడలో కూడా భారీ ఎత్తున ర్యాలీ చేపడుతున్నామన్నారు డీఎస్పీ ఆధ్వర్యంలో



ఎంపీడీవో కార్యాలయం నుండి కార్గిల్ సెంటర్ మీదుగా సూర్యాపేట రోడ్డు దంతాలపల్లి రోడ్డు జంక్షన్ ల వరకు రన్ కొనసాగుతుందన్నారు.రన్ లో పాల్గొన్న యువత షూస్ ధరించి రావాలన్నారు చెప్పులతో పరిగెట్టకూడదన్నారు త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు అదేవిధంగా మజ్జిగ అరటిపండు వంటివి ఏర్పాటు చేస్తామన్నారు ఈ ర్యాలీలో బెలూన్స్ ఎగరవేయటం జరుగుతుందని రెడ్ క్రాస్ రోటరీ లయన్స్ స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు అదేవిధంగా జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విరివిగా పాల్గొని పట్టణం మారు మ్రోగేలా నినాదాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి డీఎస్పీ సత్యనారాయణ డి ఆర్ డి ఏ పి డి సన్యాసయ్య మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు గిరిజన సంక్షేమం ఉపసంచాలకులు ఎర్రయ్య షెడ్యూల్ కులాల సంక్షేమం అధికారి సన్యాసయ్యా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ డీఈఓ రామారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**డోర్నకల్ , ఆగస్టు16(మనం న్యూస్):** గడపగడపకు బి.ఆర్.ఎస్. పార్టీ ప్రచారం లో భాగంగా డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మండలాలలో ఐదవ రోజు విస్తృత పర్యటన కొనసాగిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను హోరెత్తిస్తున్నారు రాముతండా, హరిచంద్రతండా,బట్టుతండా, లకావత్తండా, వెన్నారం, తోడేళ్లగూడెం, రామకుంటతండా, గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు డోర్నకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్యా నాయక్ చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి రాముతండాగ్రామ సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ ప్రశంసల జల్లు కురిపించారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది అంటే దానికి కారణం కేసీఆర్ అని అన్నారు. అభివృద్ధి చేస్తామని కొందరు దొంగ మాటలు చెప్తుంటారని, అభివృద్ధి చేసి చూపించేది మాత్రం బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో దళిత బంధు ఇస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ అని, డోర్నకల్ నియోజకవర్గానికి త్వరలో 1100 మందికి దళిత బందు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్,ఎంపీపీ బాలు నాయక్, జడ్పిటిసి కమల రామనాథం, మున్సిపల్ చైర్మన్ వీరన్న,వైస్ చైర్మన్



కోటిలింగం,బిఆర్ఎస్ నాయకులు బిక్షం రెడ్డి, సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు హైమావతి, రాము తండాగ్రామ సర్పంచ్ నునావత్ బద్రునాయక్,సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు వెన్నారం గ్రామ సర్పంచ్ బోయినపల్లి వెంకన్న, శెట్టి వెంకన్న,వెన్నారం ఉపసర్పంచ్ తేజావత్ కవిత,రాముతండా ఉపసర్పంచ్ లకావత్ సోమ్లా, నాయక్,రాముతండా గ్రామపార్టీ అధ్యక్షుడు లూనావత్ శ్రీనివాస్ రాముతండా గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.కే. బాజీ, విద్యా కమిటీ చైర్మన్ గుగులోతు రాంబాబు,బానోతు రాంబాబు, బానోతు రమేష్, వార్డు మెంబర్ బట్టు బుజ్జి, నాయక్ ఎంపీటీసీ శారద రెడ్డి తోడేళ్ళగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య, రాముతండా గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు మెంబర్లు,ఆశ వర్కర్స్, గ్రామ సిబ్బంది, పాల్గొన్నారు.

# బతుకులు బాగు పడాలంటే కాంగ్రెస్ ను ఆదరించాలి

## కాంగ్రెస్ ఇల్లందు నియోకవర్గ నాయకులు... డాక్టర్ జి. రవి

**బయ్యారం ఆగస్టు 16 (మనం న్యూస్):** తెలంగాణ ప్రజల బతుకులు బాగు పడాలంటే 2023లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ ఇల్లందు నియోజక వర్గ నాయకులు డాక్టర్ జి రవి పిలుపునిచ్చారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం లో భాగంగా బుధవారం మండలం లోని కోటగడ్డ, కొత్తగూడెం, కోయగుడెం పంచాయితీల పరిధి లోని గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో రు 2 లక్షల ఋణాన్ని మాఫీ చేయడం తో పాటు కౌలు రైతుల కు రూ:12



వేలు ఆర్థిక సహాయం చేస్తుందని, చేయూత పథకం కింద వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు గీత, చేనేత కార్మికులకు, డయాలసిస్ రోగులకు నెలకు రూ:4వేలు పెన్షన్ ఇస్తుందని తెలిపారు. ఇండ్లు లేని తెల్ల కార్డు ఉన్న పేదలకు గృహ నిర్మాణం కోసం రూ:5 లక్షలు, ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందీప్, అంజయ్య, సర్వేష్, ఉమేష్, రఘు, వినోద్ కుమార్, మంగిలాల్, శోభన్, మల్సూర్, అరుణ్ కుమార్, అన్వర్, అనిల్, సంతోష్, హుస్సేన్, గోపాల్, తిరుమల్, ఆనంద్, రవి పాషా తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పాలి

## గిరిజన సంఘం మండల అధ్యక్షుడు

## ధరావత్ జై సింగ్ నాయక్



**తొర్రూర్ ఆగస్టు 16 (మనం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో రాగానే ఎస్టీల వర్గీకరణను చేస్తానని టిపిసిసి అధ్యక్షుడు ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు ఆ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని 24 గంటల్లో వెనక్కి తీసుకోవాలని గిరిజనులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో రేవంత్ రెడ్డి తెలంగాణలో ఎక్కడ కూడా తిరుగనియ్యామని గిరిజన తండాల్లోకి రానీయమని అన్నారు క్షమాపణ చెప్పకపోతే రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని పిలుపునిచ్చారు.

# 'అడవుల సంరక్షణ కై ప్రత్యేక దృష్టి'

## డి ఎఫ్ ఓ రవికిరణ్

**బయ్యారం, ఆగస్టు 16: (మనం న్యూస్) :** అడవుల సమరక్షణకై ప్రత్యేక దృష్టి సారించాలని డి ఎఫ్ ఓ రవికిరణ్ అటవీ శాఖ సిబ్బంది ఆదేశించారు. బుధవారం మండల కేంద్రం లో జిల్లా లోని అటవీశాఖ సిబ్బంది సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం పోడు భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు పంపిణీ చేసిందని ఈ నేథ్యంలో అడవుల విస్తీర్ణం పెంపుపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ అడవుల నరికివేతను నివారించి అడవుల పెంపకానికి ప్రోత్సహించాలని సూచించారు. అటవీ చట్టాలను ఉల్లంఘించి చెట్లను నరికితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుటామని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎఫ్ ఆర్ ఓ సువర్చలా రెడ్డి, సిబ్బంది రమేష్, నాగమణి, సుధాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# బాలికపై జరిగిన దాడికి ఖండన

## హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

## తొర్రూర్ పద్మశాలి సంఘం

**తొర్రూర్ ఆగస్టు 16 (మనం న్యూస్):** పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో పేద పద్మశాలి 12 సంవత్సరాల అమ్మాయి ని ఇంట్లో డబ్బులు పోయాయనే నెపంతో అగ్ర కులం అనే అహంకారంతోబలహీన వర్గానికి చెందిన పద్మశాలి కులానికి చెందిన మైనర్ బాలికనుదొంగతనం చేసిందనే నెపంతోపుస్కూరి మధుకర్ రావు ఆయన సోదరుడు గత కొన్ని రోజుల క్రితం ఆ అమ్మయిపై మరియు తల్లిదండ్రులపై దాడి చేసి, బాలికను చెట్టుకు కట్టేసి కొట్టి, కళ్ళల్లో కారం పోసి, కళ్ళల్లో మామిడికాయ పచ్చడిపోసి చిత్రహింసలు పెట్టినారు. వీరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తొర్రూర్ మండలం పక్షాన డిమాండ్ చేస్తున్నామని మండల అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగొండ్ల గణేష్ రేగొండ్ల సుజాత పేద పద్మశాలి కులం చెందిన వారని, రోజు కూలీ చేసుకుంటే తప్ప పూట గడవని పరిస్థితి వారిదని వారి కూతురైన రెగొండ్ల సంగీత ను చాలా రోజులుగా పుస్కూరి మధుకర్ రావు ఆయన సోదరుడు చిత్రహింసలు పెట్టారని దీనిపై క్షుణ్ణంగా విచారణ చేయాలన్నారు, బాలికతో పాటు తల్లిని గ్రామ పంచాయతీలో బంధించి, కళ్ళల్లో కారం, మామిడి కాయ పచ్చడి పెట్టీ తీవ్ర హింస పెట్టారని బాధ్యులపై తీవ్ర నేరంగా పరిగణించి హత్యాయత్నం కేసుతో పాటు, గ్రామ పంచాయతీ వద్ద బాలిక కుటుంబాన్ని క్షమాపణా కోరాలని అన్నారు

# 12ఎకరాల మిర్చి నారు ధ్వంసం

## మోటార్ ఎత్తుకెళ్ళిన గుర్తుతెలియని వ్యక్తులు

**గార్ల, ఆగస్టు 16(మనం న్యూస్):** గార్ల మండల పరిధిలోని చిన్న బంజర గ్రామానికి చెందిన బానోత్ హరి అనే వ్యవసాయ రైతు 12 ఎకరాల కోసము మిర్చి నారు వేయగా అవి ఏపుగా పెరిగిన తర్వాత ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మిర్చినారుపై గడ్డి మందు చల్లి సుమారు 80,750 రూపాయల విలువ గల మిర్చినారును ద్వంసం చేశారని బోరులో ఉన్న సుమారు 50 వేల విలువ గల మోటర్ ను దొంగిలించుకొని పోయారని హరి బుధవారంనాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్ఐ బానోత్ వెంకన్న కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు బుధవారంనాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# బిజెపి పార్టీలో భారీ చేరికలు

**డోర్నకల్, ఆగస్టు 16 (మనం న్యూస్):** రాబోయే రోజులలో భారతీయ జనతా పార్టీని డోర్నకల్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపిస్తామని లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. గడపగడపకు ప్రోగ్రాం లో బుధవారం డోర్నకల్ మండలంలోని గొల్ల చర్ల పరిధిలోని పూలు బావ తండా గ్రామపంచాయతీ మొత్తానికి కూడా టిఆర్ఎస్ కాంగ్రెస్ నుంచి భారీ చేరికలు జరిగినాయి. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో తమ పిల్లలు చదువుకున్న కొలువులు రాణి పక్షంలో ఇవాళ భారతీయ జనతా పార్టీ వస్తేనే ఈ కొలువులు సాధ్యమైతే దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని వాళ్ళందరూ కూడా భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.